సిరిసిల్ల టౌన్: సిరిసిల్లలోని మూడో వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ

గంభీరావుపేట: గోరంటాల గ్రామంలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ విజయ, సర్పంచ్, నాయకులు

ఎల్లారెడ్డిపేట: గొల్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు

ప్రచార జోరు

- ఉత్సాహంగా పాల్గొంటున్న బీఆర్ఎస్ శ్రేణులు
- గడపగడపకూ వెళ్లి అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ఓట్ల అభ్యర్థన
- కారు గుర్తుకే ఓటేసి.. రామన్నకు లక్షకు పైగా మెజార్టీ అందించాలని విజ్ఞప్తి

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ పడిగెల మానస, ప్రజాప్రతినిదులు

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు సిరిసిల్ల నియోజక వర్గంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు మద్దుతుగా అన్ని గ్రామాలు, పట్టణాల్లో గురువారం విస్తృతంగా ప్రచారం చేశారు. గడపగడపకూ వెళ్లి ఓట్లు బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంతోపాటు నూతన మ్యానిఫెస్టోను చూపిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కారు గుర్తుకే ఓటేసి.. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన అమాత్యుడు రామన్నకు లక్షకు పైగా మెజార్టీ అందించాలని విజ్ఞప్తి చేశారు.

- సిరిసిల్ల టౌన్/ఎల్లారెడ్డిపేట/గంభీరావుపేట/ సిరిసిల్ల రూరల్/ముస్తాబాద్/వీర్నపల్లి, నవంబర్ 16

● సిరిసిల్ల పట్టణంలోని అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ తిరిగి మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షుల తోపాటు బీఆర్ఎస్ పార్టీ వార్డుల ఇన్‌చార్జిలు ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్‌వై పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, మ్యానరవి, సత్తార్, దిడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. ప్రభుత్వ పథకాలు అందుత్ను తీరుపై అవగాహన కల్పించారు. గొల్లపల్లిలో నాయీబ్రాహ్మణ సంఘం సభ్యుల బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రచారంలో నాయకులు గుండారపు కృష్ణారెడ్డి, అప్సరున్నీసా, నేవూరి మమతారెడ్డి, వరద సతీష్, గట్ల అనిల్, అడప నాగరాజు, భూక్యా శంకర్‌నాయక్, సిద్దాల బాలయ్య, అశోక్, పసుల భాస్కర్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కొండాపురం బాల్‌రెడ్డి, మహేశ్, రాజు, చంద్రం పాల్గొన్నారు.

● వీర్నపల్లి మండల కేంద్రంతోపాటు రంగంపేట, పలు గ్రామాల్లో బీఆర్ఎస్ యూత్ నాయకులు ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి మంత్రి కేటీఆర్‌కు భారీ మెజార్టీ అందించాలని కోరారు. ఇక్కడ ఎంపీపీ మాలోత్ భూల, జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ ఎడ్ల సాగర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు కళ, యువజన విభాగం మండల ఉపాధ్యక్షుడు పొన్నం దేవరాజు పాల్గొన్నారు.

● తంగళ్లపల్లి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో చేపట్టిన ఇంటింటా ప్రచారంలో ఎంపీపీ పడిగెల మానస ఏఎంసీ చైర్పర్సన్ పూసపల్లి సరస్వతి, నాయకులు పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధి ప్రదాత మంత్రి కేటీఆర్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు ఉన్నారు. అలాగే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

● గంభీరావుపేట మండలం గోరంటాలలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక్కడ సర్పంచ్ కొలుముల అంజమ్మ, ఎంపీటీ సీ ఎర్రం అంజిరెడ్డి, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, కొలు ముల బాల్‌రెడ్డి, సురేందర్, లక్ష్మీనారాయణ, సత్యం, వార్డు సభ్యులు, తదితరులు ఉన్నారు. అలాగే మండల కేం ద్రంతోపాటు పలు గ్రామాల్లో కేటీఆర్ సందేశంతో వచ్చిన కరపత్రాలు, మ్యానిఫెస్టోను లబ్ధిదారులకు పార్టీ శ్రేణులు అందిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ ఉపసర్పంచ్ సింగారపు నాగరాజుగౌడ్, నాయకులు సిరిపురం అంజయ్య, కల్వకుంట్ల కిషన్‌రావు ఉన్నారు.

● ముస్తాబాద్ మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు కారు గుర్తుకే ఓటేసి మంత్రి కేటీఆర్‌కు భారీ మెజార్టీ అందించాలని ఓట్లు అభ్యర్థించారు. కాగా, మండల కేంద్రంలోని పెద్దమ్మల వారి కాలనీ వాసులు అమాత్యుడు రామన్నకు మద్దతు ప్రకటించారు. ఎం టపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, పీఏసీఎస్ చైర్మన్లు తన్నీరు బాపురావు, రాజేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మేరుగు యాదగిరి గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సర్పంచ్ గాండ్ల సుమతి, తన్నీరు గౌతంరావు, సెస్ మాజీ డైరెక్టర్ విజయరామారావు, నాయకులు డాక్టర్ చంద్రశేఖర్‌రావు, పూర్ణచందర్‌రావు, జెల్ల వెంకటస్వామి, చిట్నేని అంజన్‌రావు, సీహెచ్ నర్సింగరావు, నర్సింహ్మారెడ్డి, సర్వర్‌పాషా, కొమ్ము బాలయ్య, సంతోష్‌రావు, చెవుల మల్లేశ్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల అంజయ్య, మట్ట రాణి, దబ్బెడ రేణుక, కుర్ర సావిత్రి పాల్గొన్నారు.

'సంక్షేమం' అందని ఇల్లు లేదు: ఆగయ్య

వీర్నపల్లిలోని ఓ హోటల్‌లో రైతులతో మాట్లాడుతున్న తోట ఆగయ్య

వీర్నపల్లి, నవంబర్16: తెలంగాణలో హనుమాన్ గుడిలేని ఊరు లేదు.. సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని.. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందుతుందన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కర్ణాటక తరహాలో చీకటిలో బతకాల్సి వస్తుందన్నారు. 24గంటల ఉచిత విద్యుత్ కేసీఆర్ అందిస్తుంటే, వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ చాలని రేవంత్‌రెడ్డి అవమానపర్చారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంతో సాగిపోతున్న మన జీవితాలను ఆగం చేసుకోవద్దన్నారు. ఇక్కడ సర్పంచ్ పాటి దినకర్, ఏఎంసీ వైస్‌చైర్మన్ భూక్యా తులసీరాం, ఉప సర్పంచులు రవి, తిరుపతి, నేతలు శ్రీరాంనాయక్, రాజు, దేవేందర్ ఉన్నారు.

ముస్తాబాద్: సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు మద్దతు ప్రకటిస్తున్న ముస్తాబాద్‌లోని పెద్దమ్మల కాలనీవాసులు



సిరిసిల్ల రూరల్: బద్దెనపల్లిలో పచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

ముస్తాబాద్: గోపాల్‌పల్లెలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ, నాయకులు

వీర్నపల్లి: మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఓటు రంగంపేటలో ప్రచారం చేస్తున్న యూత్ నాయకులు

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన

తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్రేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **27 నవంబర్ 2023**న మ. **12.30**గం. నుండి మ. **3.30**గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	వినియోగదారు పేరు	రుణ A/c నం.	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	సిరిసిల్ల KRN TG	గుండెల్లి అనిరుధ్	XXXXXXXXXX4205	90905	29-Sep-23	23.180	22.740
2	సిరిసిల్ల KRN TG	గుండెల్లి అనిరుధ్	XXXXXXXXXX7751	129948	29-Sep-23	35.650	32.480

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. **12.30** గం. నుండి మ.**3.30** గం. మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్